క్లుప్తంగా

చిలకలూరిపేటలో ఒక్క నామినేషన్ ఉపసంహరణ

బరిలో 25 మంది అభ్యర్థులు

చిలకలూరిపేట: నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికలకు బరిలో ఉన్న 26 మందికి గాను, నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజైన సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థి గుడిమెట్ల శాంతమ్మ తమ నామినేషన్ ఉపసంహరణ పత్రాలను ఎన్నికల అధికారి బి.నారదమునికి అందజేశారు. దీంతో వివిధ పార్టీలకు సంబంధించి తొమ్మిది మంది బరిలో ఉండగా, 16 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు. దీంతో చిలకలూరిపేట నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వారి సంఖ్య 25గా ఉంది.

పక్షం రోజుల్లో పెళ్లి.. యువకుడి ఆత్మహత్య

యడ్లపాడు: మరో పక్షంరోజుల్లో పెళ్లి చేసుకోవాల్సిన యువకుడు..హఠాత్తుగా బలవన్మరణానికి పాల్పడటం మిస్టరీగా మారింది. యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలోని సోమవారం వెలుగు చూసింది. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బుల్లు బెహరా(27) కుటుంబ సభ్యులతో కొద్దికాలంగా యడ్లపాడు మండలం విశ్వతేజ నూలుమిల్లులో చేరి కార్మికులుగా పనిచేస్తున్నారు. బెహరాకు ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. మరో 15 రోజుల్లో వివాహ వేడుకలు చేయాల్సి ఉండగా, అతని కుటుంబ సభ్యులు పెళ్లి పనులకు చూసుకునేందుకు స్వగ్రామానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం వారి కుటుంబ సభ్యులు ఒడిశా నుంచి ఫోన్ చేయగా ఎంతకూ లిఫ్ట్ చేయకపోవడంతో మిల్లు యాజమాన్యంకు సమాచారం అందించారు. దీంతో మిల్లులోని కార్మికులు వెళ్లి బెహరా గదికి వెళ్లి చూడగా పైకప్పు ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనపై మిల్లు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లాటరీ పద్ధతిలో అడ్మిషన్లు

వినుకొండ టౌన్: పలు తరగతులలోని ఖాళీలకు లాటరీ పద్ధతిలో అడ్మిషన్లకై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, వినుకొండ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ప్రిన్సిపల్ వై. శివరామకృష్ణ సోమవారం తెలియచేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో 40 ఖాళీలకు ఎస్టీ-32, ఎస్సీ-5, బీసీ-2, ఓసీ-1 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అదే విధంగా బ్యాక్‌లాగ్ ఖాళీలకు ఎస్టీ బాలుర విద్యార్థుల నుంచి 6వ తరగతిలో 5, 7వ తరగతిలో 6, 8వ తరగతిలో 3, 9వ తరగతిలో 10 ఖాళీలకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తులు 2024 మే 1 నుంచి పాఠశాలలో ఇవ్వబడునని, పూర్తిచేసిన దరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో 2024 మే 20 సాయంత్రం 5 గంటలలోపు అందచేయాలన్నారు. ఇతర వివరాలకు 9573623066 నెంబరును సంప్రదించాలన్నారు.

ఒక్క ఫిర్యాదుతో ఐదు కేసులకు విముక్తి

ఇద్దరు నిందితుల అరెస్టు



చిలకలూరిపేట టౌన్: వ్యసనాలకు బానిసై పలు నేరాలు చేస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఇద్దరు నిందితుల్ని చిలకలూరిపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లతో పాటు రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరి అరెస్టుతో ఒకేసారి ఐదు కేసులను ఛేదించి పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌చే అభినందనలు అందుకున్నారు. సోమవారం రూరల్ సీఐ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ రాత్రి బొప్పూడి సాంబశివరావు అనే వ్యక్తి అన్నారం నుంచి బొప్పూడి గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా మండలంలోని గొట్టిపాడు గ్రామంలోని కుప్పగంజి వంతెన వద్ద బైక్‌ను ఆపి కత్తి బెదిరించి సెల్‌ఫోన్, రూ.3 వేల నగదు లాక్కొని ఉడాయించడంతో రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో పట్టణంలోని ఎరుకల కాలనీ, బింగి రామ్మూర్తి పార్కు వద్ద నివసించే దేవరకొండ హేమంత్ కుమార్ అలియాస్ బోసు, నరసరావుపేట పట్టణం కోడెల శివప్రసాద్ కాలనీ చెందిన దేవర భవానీ అలియాస్ చిన్న ఈ దోపిడీకి పాల్పడినట్లు తేలింది. నిందితులను ఎంతో చాకచక్యంగా లింగంగుంట్ల బస్‌స్టాప్ వద్ద అదుపులోకి తీసుకున్నాం. వారి నుంచి స్కూటీ-1, బైక్ -1, యాపిల్ ఐఫోన్-1 ఒన్ ప్లస్ ఫోన్స్-2, నగదు రూ.3 వేలు స్వాధీనం చేసుకున్నాం. సదరు నిందితులు మరో నాలుగు నేరాల్లోనూ ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు వెల్లడించారు. అనతి కాలంలోనే కేసు ఛేదించిన రూరల్ సీఐ పి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు జి.రవికృష్ణ, వి బాల కృష్ణ, ఏఎస్ఐ డి రోశిబాబు, సిబ్బంది రవి, ఇరిమ్మయా, శ్రీకాంత్‌రెడ్డిలను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

ఓటర్ స్లిప్పులు పంపిణీ పారదర్శకంగా చేయాలి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తహసీల్దారు నక్కా లక్ష్మి లావణ్య అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామపంచాయతీలు ఉండగా 32 వేల 625 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.

అభివృద్ధి-సంక్షేమం చూసి ఓటెయ్యండి

- నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్
- నూజెండ్ల మండలంలో ఎమ్మెల్యే బొల్లాతో కలసి విస్తృత ప్రచారం



ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): మీ ఇంటిలో మేలు జరిగితేనే ఓటు వేయండని, ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ధైర్యంగా ఓటు అడుగుతున్నామని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. నూజెండ్ల మండలంలోని మూర్తింజాపురం, తంగిరాల, పమిడిపాడు, లింగముక్కపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో పార్టీ అభిమానులు, మహిళలు, కార్యకర్తలు భారీ క్రేన్‌ల సాయంతో గజమాలలు వేసి జై జగన్, జై బొల్లా, జై అనిల్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఏ గ్రామంలో చూసినా వందలాది మంది అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేసినట్లు చెప్పారు. 2014-19 వరకు ఐదేళ్ల పాటు ఎవరు సంక్షేమం అందించారో గుర్తించాలని కోరారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడమే కాకుండా ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. టీడీపీకి ఓటేస్తే గుండుసున్నా తప్ప ఏమీ మిగలదని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే చల్లగా ఉంటారని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థిగా తనకు ఒక ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్కానాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సర్పంచ్‌లు,తుపాకుల బ్రహ్మారెడ్డి, పరిమి శేషయ్య లతో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటర్లు పట్టం కట్టాలి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): నియోజకవర్గ అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ రూరల్ మండలం తిమ్మాయపాలెం, పానకాలపాలెం, శ్రీరామ్‌నగర్, గ్రామాలతోపాటు పలుగ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామసచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. వినుకొండలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, హార్టీ కల్చర్, అగిరకల్చర్ కళాశాలల ఏర్పాటు, కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొండపైన ఘాట్‌రోడ్డు నిర్మాణం, స్టేడియం, వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్ల చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, టీడీపీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులకు కూడా రక్షణ ఉండదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు ఎలాంటి భయంలేకుండా వ్యాపారాలు చేసుకునేందుకు సహకరించామని, ముఖ్యమంత్రికి వస్తున్న ప్రజాదరణ చూసి ఒంటరిగా గెలిచే సత్తాలేక చంద్రబాబు, జనసేన, బీజేపీ పార్టీలతో అనైతిక పొత్తు పెట్టుకొని రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు సిద్ధమయ్యారని, ఎవరు ఎన్ని కూటములు వచ్చినా విజయం మాదే అని అన్నారు.

వినుకొండలో మరోసారి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమస్యాత్మకంపై ప్రత్యేక దృష్టి

శావల్యాపురం: సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించామని ఎస్సై చల్లా సురేష్ వెల్లడించారు.. సోమవారం స్థానిక పోలీసు స్టేషనులో ఎస్సై మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో అత్యంత సమస్యాత్మక గ్రామాలుగా కారుమంచి, వేల్పూరు, పోట్లూరు, కొత్తలూరు, మతుకుమల్లి గ్రామాలను గుర్తించామని ఎన్నికల రోజున పటిష్టమైన పోలీసు బలగాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందుకుగాను ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రధాన కూడలి మార్గాలో సీసీ కెమెరాలు కూడా ముందస్తు చర్యలు భాగంగా ఉంచామన్నారు.

సొలసలో వరిగడ్డి వాములు దగ్ధం

యడ్లపాడు: మండలంలోని సొలస గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామంలోని సిద్దయ్య గుడి సెంటర్‌కు చెందిన పాడిరైతు షేక్ ఆదాంవలి ఇంటి వెనుక 20 సెంట్ల ఖాళీ స్థలంలో వేసుకున్న 4 ఎకరాల వరిగడ్డి, మరో ఎకరం చొప్పదంటూ వాములు పూర్తిగా కాలిపోయాయి. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గడ్డివాము నుంచి ఒక్కసారిగా మంటలు గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి అయితే ప్రమాదానికి సంబంధించి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదని అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపారు.

రేపు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ముస్లిం సదస్సు

చిలకలూరిపేట: సమాజంలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టణంలోని సీఆర్ కాలనీ సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీఖానాలో బుధవారం ఉదయం 10.30 గంటలకు నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ ముస్లిం ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సులో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా తదితర ముఖ్యనేతలు పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎంఎం సుభాని, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఆర్‌కే బాజి, కౌన్సిలర్ షేక్ యూసుఫ్ ఆలి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి పలువురి చేరిక



వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు



వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు



ముక్కెళ్ల పాడులో టీడీపీ నుంచి వైఎస్సార్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

వినుకొండ(నూజెండ్ల): టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రచారం సందర్భంగా నూజెండ్లమండలం ముక్కెళ్లపాడు గ్రామంలో 50 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బొల్లా సమక్షంలో వైఎస్సార్ సీపీలో ఉప్పలపాడు గ్రామంలో 25 కుటుంబాలు, అలాగే నాగిరెడ్డిపల్లి, చింతలచెర్వు, గ్రామాలల్లో పార్టీలోకి వలసలు కొనసాగాయి.

వినుకొండ 28వ వార్డు నుంచి టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్‌కె బాజి, ఈపూరు మండల చిట్టాపురం గ్రామానికి చెందిన నరేంద్రలతోపాటు పలువురు టీడీపీ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే బొల్లా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తమ అండదండలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు యర్రం వెంకటేశ్వరరెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

మనోహరం.. ఎన్నికల ప్రచారం

- వైఎస్సార్ సీపీ అభ్యర్థికే కావటిపడుతున్న జనం
- ఎండలు, వడగాడ్పులు లెక్క చేయని చిలకలూరిపేట అభ్యర్థి
- ఎక్కువ సమయం ప్రజల మధ్యేనే
- మంగళ హారతులతో అడుగడుగునా నీరాజనం



కావటికి ఆశీస్సులు అందజేస్తున్న వృద్ధురాలు (ఫైల్)



ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటికి హారతులిస్తున్న మహిళలు (ఫైల్)

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండే ఎండలను సైతం లెక్క చేయకుండా పగలు, రాత్రి వ్యత్యాసం లేకుండా ముందుకు సాగుతున్నారాయన. ప్రతీ సామాజిక వర్గంతో మమేకమౌతున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు సైతం మనోహరుడికి అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. అందరినీ కలుపుకుపోతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు కార్యకర్తస్థాయి నుంచి ఎదిగిన తనకు కార్యకర్తల ఇబ్బందులు, కష్టాలు తెలుసని అందరికీ అండగా ఉంటానని కార్యకర్తల్లో భరోసా కల్పిస్తున్నారు.

ఒకవైపు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూనే పార్టీ క్రియాశీల నాయకులను వివిధ ప్రజా సంఘాల నాయకులతో మమేకమౌతున్నారు. ఇప్పటికే పలు ప్రజా సంఘాలు ఆయనకు బహిరంగంగా మద్దతు తెలిపాయి. వడగాడ్పుల్లో సైతం ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలుని వివరిస్తున్నారు. మరోమారు ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకోవడం ద్వారా ప్రజలకు ఒనగూరే మేలు గురించి క్షణ్ణంగా తెలుపుతున్నారు.

నాయకుల సమన్వయంతో...

ఇప్పటికే కావటి మనోహర్ నాయుడు ప్రచార కార్యక్రమాల్లో పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రతిపక్ష పార్టీల నుంచి వచ్చే విమర్శలను అవలీలగా తిప్పికొడుతున్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు వార్డు, గ్రామ పర్యటనలకు బదులు తమ పార్టీ నాయకులతో లాబీయింగ్‌కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. సామాన్య కార్యకర్తలను ఆదరించటం లేదని ఆ పార్టీ కార్యకర్తలే వాపోతున్నారు. టీడీపీ అధికారం కోల్పోయాక గత నాలుగున్నరేళ్లు పార్టీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్లు వ్యవహరించారని, పార్టీ నాయకులను పట్టించుకోలేదని ఆపార్టీలోని ఎంతో మంది సీనియర్లు సైతం అసంతృప్తితో ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే ఒకానొక దశలో ప్రత్తిపాటి పుల్లారావుకు బదులు వేరే అభ్యర్థిని తెచ్చుకొనేందుకు అసమ్మతి నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేసిన విషయం విదితమే.

● తెల్సుకదమ్మా.. మనగుర్తు ఫ్యాను



రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని ముండ్రువారిపాలెం, శానంపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం సోమవారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పాపసాని విజయలక్ష్మి, మొనపాటి శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, మండల కన్వీనర్ భీమని అంకారావు తదితరులు పాల్గొన్నారు. -శావల్యాపురం

● ఓట్ల పండగ వస్తోందని..



ఓటు హక్కు అందరూ సద్వినియోగించుకునేలా రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఓటర్లకు వారి పోలింగ్ కేంద్రం నంబరు, ఎక్కడ ఉన్నదీ, ఓటరు నంబరు వంటి వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను స్వయంగా అందజేస్తున్నారు. శావల్యాపురంలో బీఎల్‌వో రాధ ఇలా ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న దృశ్యాన్ని సాక్షి ఇలా క్లిక్‌మనిపించింది. -శావల్యాపురం

● జయీభవ... విజయీభవ



పట్టణంలోని రాచుమల్లునగర్‌లోని జీవపు ఊట ప్రార్ధనా మందిరం వద్ద ఏపీ ఇండిపెండెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాస్టర్ల ఆత్మీయ సమావేశానికి హాజరైన కావటి మనోహర నాయుడిని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు అందించారు. ఏపీఐఎఫ్ సభ్యులు మధు, పావని, మాణిక్యాలరావు, సాల్మన్, దీప, విజయేంద్ర, గుంటూరు యూపీఎఫ్ అధ్యక్షులు బాలశౌరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరాల విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు. – చిలకలూరిపేట

అభివృద్ధి చేసి చూపిన బొల్లాను గెలిపించాలి

వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు

ఈపూరు: వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని వైఎస్సార్ సీపీ యువనాయకులు బొల్లా గిరిబాబు తెలిపారు. మండలంలోని శ్రీనగర్, అంగలూరు గ్రామాల్లో ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలల్లో ప్రజలు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడును గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనదైన శైలిలో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు కొసాగిస్తారనిచెప్పారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేట చిన్నారికి స్థానం



రికార్డ్ సాధించిన చిన్నారి కృష్ణసంతోష్, ఇంటర్నేషనల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్


నాదెండ్ల: ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఓ చిన్నారి స్థానం సాధించాడు. సూపర్ టాలెంటెడ్ కిడ్ విభాగంలో అవార్డు సాధించాడు. ఏడేళ్ల వయస్సున్న కేవీఎస్ఆర్ కృష్ణసంతోష్ ప్రస్తుతం మూడో తరగతి చదువుతున్నాడు. ఆవర్తన పట్టికలో 118 మూలకాలను 53 సెకండ్లలో చెప్పి అవార్డును కైవసం చేసుకున్నాడు. చిలకలూరిపేటలో నివాసం ఉండే ఈ బుడతడి తాత కంభంపాటి భాస్కరమూర్తి గణపవరం సీఆర్ కళాశాలలో సంస్కృత అధ్యాపకుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఆయన కుమారుడు కేబీ బాలకృష్ణన్ ఇదే కళాశాలలో కెమిస్ట్రీ, మాథ్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఆయన భార్య కల్యాణి ఇచ్చాపురంలోని రవీంద్ర భారతి స్కూలులో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. వీరికి ఇరువురు కుమారులు కాగా, పెద్ద కుమారుడు కృష్ణసంతోష్ ఇదే పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ పంకజ్‌విగ్ (అమృత్‌సర్) సర్టిఫికెట్‌ను అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ జీకే నాయుడు, అధ్యాపకులు చిన్నారి కృష్ణ సంతోష్‌ను అభినందించారు.

గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు ఆహ్వానం


చిలకలూరిపేటటౌన్: ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 6 నుంచి పదో తరగతిలో బ్యాక్‌లాగ్ భర్తీకై విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎంవీ మురళీధర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర విద్యాలయంలో వచ్చే విద్యాసంవత్సరానికి ఎస్టీ కేటగిరిలో -30, ఎస్సీ -5, బీసీ -2, ఓసీ -1, ఏఈక్యూ (ఏజేన్సీ ప్రాంత ఉద్యోగుల పిల్లలు) -1, దివ్యాంగులు -1 లాటరీ పద్ధతిన కేటాయించనున్నట్లు వెల్లడించారు. అయితే 7 నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు ఎస్టీలకు మాత్రమే దరఖాస్తు చేసుకునే వీలుందన్నారు. ఆసక్తి కలవారు తమ విద్యాలయంలో దరకాస్తుల్ని తీసుకుని మే 20వ తేదీ సాయంత్ర 5 గంటలోపు సమర్పించాలన్నారు.

బూటకపు మాటల కూటమి ఓటమి ఖాయం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్ సీపీ లబ్ధిని వివరించిన కావటి



మనోహర్ నాయుడుకు సంఘీభావం తెలుపుతున్న స్థానికులు



ఎన్నికల ప్రచారంలో కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: పొత్తుల కూటమిని కూడగట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు అధికార దాహంతో ఎన్నికల ప్రచారంలో చేస్తున్న బూటకపు మాటలతోనే ఓటమి పాలు ఖాయమని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. పట్టణంలోని 20వ వార్డులో పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎంఎం సుభాని, పట్టణ అధ్యక్షుడు ఆర్‌కే బాజి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు తులాబందుల మణిదీప్, నాయకులు పఠాన్ చిన షబ్బీర్, జిలాని, షేక్ ఖలీల్, హుస్సేన్, వెంకటనారాయణ, డీలర్ దరియావలి, వసిమ్, రహీమ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మభ్యపెట్టేందుకే టీడీపీ కూటమి ఏర్పాటు

నాదెండ్ల: ప్రజలను అభ్యపెట్టేందుకే టిడిపి అధినేత చంద్రబాబు కూటమి కట్టారని..కూటమి నేతల మాటల్ని నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఆధ్యాత్మికతతోనే కుటుంబ ఐక్యత

యడ్లపాడు: మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పల్లపు వంశీయులు సమిష్టిగా నిర్వహించే కొలుపుల వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు హాజరయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సుదూర ప్రాంతాల్లోని కుటుంబ సభ్యుల్ని, సమీప గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, పల్లపు మంగయ్య, ఆలకుంట అంకమ్మరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాజునగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



నరసరావుపేట రూరల్: మండలంలోని లింగం గుంట్లలో సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి ఆధ్వ ర్యంలో రాజునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వ హించి కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, పి.అనిల్‌కు మార్ యాదవ్‌లను భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. ప్రతి ఇంటికీ సంక్షేమం అందిం చిన జగనన్నకు మద్దతు తెలిపి మరోసారి సీఎంగా ఎన్నుకుందామని తెలిపారు. ప్రచారం లో మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయకృష్ణా రెడ్డి, మాజీ ఎంపీటీసీ యేరువ వెంకటప్పారెడ్డి, దూపాటి వెంకటేశ్వర్లు, కటకం బ్రహ్మానంద రెడ్డి, మహిపతి బ్రహ్మం, అంజిరెడ్డి పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో ఒక్క నామినేషన్ ఉపసంహరణ

బరిలో 25 మంది అభ్యర్థులు

చిలకలూరిపేట: నియోజకవర్గం నుంచి అసెం బ్లీ ఎన్నికలకు బరిలో ఉన్న 26 మందికి గాను, నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజైన సోమ వారం ఇండిపెండెంట్ అభ్యర్థి గుడిమెట్ల శాం తమ్మ తమ నామినేషన్ ఉపసంహరణ పత్రా లను ఎన్నికల అధికారి బి.నారదమునికి అంద జేశారు. దీంతో వివిధ పార్టీలకు సంబంధించి తొమ్మిది మంది బరిలో ఉండగా, 16 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు. దీంతో చిలకలూరిపేట నుంచి అసెం బ్లీకి పోటీ చేస్తున్న వారి సంఖ్య 25గా ఉంది.

లాటరీ పద్ధతిలో అడ్మిషన్లు

వినుకొండ టౌన్: పలు తరగతులలోని ఖాళీ లకు లాటరీ పద్ధతిలో అడ్మిషన్లకై దరఖాస్తు లు స్వీకరిస్తున్నట్లు, వినుకొండ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ప్రిన్సిపల్ వై. శివరామకృష్ణ సోమ వారం తెలియచేశారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో 40 ఖాళీలకు ఎస్టీ–32, ఎస్సీ–5, బీసీ–2, ఓసీ–1 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నా రు. అదే విధంగా బ్యాక్‌లాగ్ ఖాళీలకు ఎస్టీ బాలుర విద్యార్థుల నుంచి 6వ తరగతిలో 5, 7వ తరగతిలో 6, 8వ తరగతిలో 3, 9వ తర గతిలో 10 ఖాళీలకు దరఖాస్తులు కోరుతు న్నామన్నారు. దరఖాస్తులు 2024 మే 1 నుం చి పాఠశాలలో ఇవ్వబడునని, పూర్తిచేసిన దరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో 2024 మే 20 సాయంత్రం 5 గంటలలోపు అందచేయాలన్నారు. ఇతర వివరాలకు 9573623066 నెంబరును సంప్రదించా లన్నారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేట చిన్నారికి స్థానం



నాదెండ్ల: ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఓ చిన్నారి స్థానం సాధించాడు. సూపర్ టాలెంటెడ్ కిడ్ విభాగంలో అవార్డు సాధిం చాడు. ఏడేళ్ల వయస్సున్న కేవీఎస్ఆర్ కృష్ణ సంతోష్ ప్రస్తుతం మూడో తరగతి చదువు తున్నాడు. ఆవర్తన పట్టికలో 118 మూలకా లను 53 సెకండ్లలో చెప్పి అవార్డును కైవసం చేసుకున్నాడు. చిలకలూరిపేటలో నివాసం ఉండే ఈ బుడతడి తాత కంభంపాటి భాస్కరమూర్తి గణపవరం సీఆర్ కళాశాలలో సంస్కృత అధ్యాపకుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఆయన కుమారుడు కేబీ బాలకృష్ణన్ ఇదే కళాశాలలో కెమిస్ట్రీ, మాథ్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఈయన భార్య కల్యాణి ఇచ్ఛాపురంలోని రవీంద్ర భారతి స్కూలులో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. వీరికి ఇరువురు కుమారులు కాగా, పెద్ద కుమారుడు కృష్ణసంతోష్ ఇదే పాఠశా లలో మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీ వల ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ పంకజ్‌విగ్ (అమృతసర్) సర్టిఫికెట్‌ను అం దించారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కుని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ జీకే నాయు డు, అధ్యాపకులు చిన్నారి కృష్ణ సంతోష్‌ను అభినందించారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయన తార సోమవారం తెలిపారు. వినుకొండ రోడ్డు శ్రీనివాసనగర్ సమీపంలో తనిఖీలు నిర్వహి స్తుండగా ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విజిత్‌కుమార్ అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డార న్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.



వ్యాపారానికి మాదీ భరోసా

వ్యాపారస్తులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని కాకుమాను వారి బజా రులో వి.సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వ్యాపార వర్గీయులను కలుసుకొని వారి మద్దతు కోరారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఒత్తిళ్లు, ఇబ్బందులు లేకుండా పరిపాలన ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే కోటప్పకొండ రోడ్డులో నివాసం ఉంటున్న పట్టణ కన్వీనర్ ఎస్.ఎ.హనీఫ్ గృహానికి హాజరై ఆయన ఇచ్చిన తేనీటి విందును స్వీకరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, చిన్ని శ్రీనివాసరావు, ప్రవల్లికా సత్యం, దివ్వెల రామకృష్ణ, నిడమానూరి సురేంద్ర, కంజుల రామకోటిరెడ్డి, నంద్యాల వెంకటే శ్వరరెడ్డి, చేగు వెంకటేశ్వరరావు, దేవిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

– నరసరావుపేట



నాలుగు గ్రామాల్లో డాక్టర్ గోపిరెడ్డి విస్తృత ప్రచారం

ఇంటింటికీ తిరుగుతూ పర్యటన కొనసాగింపు

రొంపిచర్ల: మండలంలోని తుంగపాడు, వీరవట్నం , అన్నవరప్పాడు, రొంపిచర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నిక ప్రచారం సోమవారం నిర్వహించారు. ఎం డలను సైతం లెక్క చేయకుండా ప్రజలు ఆయన కోసం ఎదురేగి స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన డాక్టర్ గోపిరెడ్డికి మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇంటింటికీ పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఆయన వెంట గ్రామస్తులు, మహిళలు, పిల్లలు సైతం నడిచి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటు అడగటంతో పాటు ఆయా గ్రామాల్లోని చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గ్రామస్తులను ఓటు అర్థిం చటంతో పాటు వారి యోగక్షేమాలు తెలుసుకు న్నారు. తుంగపాడు గ్రామంలో ఓ ఓటరు తనకు వచ్చిన ఆరోగ్య సమస్యలపై ఆయన దగ్గర ఉన్న మెడికల్ రిపోర్ట్‌లను చూయించి సలహా తీసుకొని సంతృప్తి పొందారు. ప్రస్తుతం ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలన్నీ అందాలంటే జగన్‌మో హన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఫ్యాన్



గ్రామస్తులకు అభివాదం చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి

గుర్తుపై ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించి అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి బాటలో జగన్ మోహన్‌రెడ్డి నడిపిస్తున్నారన్నారు. ప్రచార కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీని వాసరెడ్డి, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, చపారపు గోపాల్‌రెడ్డి, అన్నెం పున్నారెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, గెల్లి బ్రహ్మారెడ్డి, కోడూరి వెంకటేశ్వ రరెడ్డి, గాదె రామిరెడ్డి, చపారపు సంజీవరెడ్డి, గాడిపర్తి సీతయ్య, గుండాల వెంకటేష్, పునుగోటి వెంకట్రావు, బత్తుల రామకృష్ణ, మోతుకూరి వెంక టేశ్వర్లు, పల్లపు అంజయ్య, మానుకొండ వాసుదేవ రెడ్డి, కల్లం శివారెడ్డి, గోవు వెంకటరెడ్డి, గోవు శ్రీని వాసరెడ్డి, ఏనుగంటి వెంకటరత్నం, కాల్వ చిన్న, కాటా రామిరెడ్డి, పడాల హనిమిరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్టివయసు- పెద్దమనసు!

జగన్ మామ గెలుపు కోసం ఓ చిన్నోడు వైఎస్సార్ సీపీ జెండా పట్టుకుని అభ్యర్థితో కలసి అడుగులు వేస్తూ ముందుకు సాగాడు. తన జగన్ మామకు జేజేలు పలుకుతూ అందర్నీ ఉత్సాహపరిచాడు ఆ బాలుడు. ఆ బాలుడి ఉత్సాహానికి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి కూడా ముగ్ధుడ య్యారు. అన్నవరప్పాడులో సోమవారం ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. –రొంపిచర్ల





భుజానకెత్తుకుని...

తన అభిమాన నాయకుడిపై ఉన్న అభిమానం గుండెల్లో ఉంచుకోవడమే కాదు.. దాన్ని భుజాల మీదకు ఎత్తుకుని తమ భక్తిని చాటుకున్నారు తుం గపాడు కార్యకర్తలు, అభిమానులు. ఎన్నికల పర్యటనకు తమ గ్రామానికి వచ్చిన డాక్టర్ గోపి రెడ్డిని ఇలా భుజాలపై ఎత్తుకుని, పూలుచల్లుతూ ఆనందంగా తమ గ్రామంలోకి తీసుకుని వెళ్లారు వారంతా. –రొంపిచర్ల

కొండంత అభిమానం

పార్టీ అంటే ప్రేమ, నియోజకవర్గంలో ఎక్కడా పార్టీ కార్యక్రమాలు జరిగినా, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించినా ఈ అభిమాని అక్కడ నేనున్నానంటూ ఏదోక రూపం లో ప్రజలకు కనబడుతుంటాడు. అతనే నరసరా వుపేట మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన కొండలు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం అయిన నాటి నుంచి పార్టీకి సేవ చేస్తున్నాడు. ఏ గ్రామం లో ఎలాంటి కార్యక్రమం జరిగినా కొండలు అక్కడ ఉండి కార్యక్రమానికి అవసరమైన కరప త్రాల పంపిణీతో పాటు, జెండా భుజాన పెట్టు కొని కనబడుతుంటాడు. ప్రతి కార్యక్రమంలో పార్టీ మనిషినంటూ తలకు టోపి, జేబుకు బ్యాడ్జీ, చంకన పార్టీ సంచి తగిలించుకొని వస్తుంటాడు. ఈ రోజు మండలంలోని తుంగపాడు, రొంపి చర్ల, వీరవ ట్నం, అన్నవర ప్పాడు గ్రామాల్లో నిర్వ హించిన ఎన్ని కల ప్రచారం లో పార్టీ రంగు లతో దుస్తులు ధరించి కరప త్రాలు పంచు తూ ప్రత్యేక ఆకర్షణగా కొండలు కనిపించాడు. వయస్సు పైబడినా లెక్క చేయకుండా ఎర్రటి ఎండలో పార్టీ కోసం ప్రచారం చేస్తూ సేవ చేస్తున్న కొండలను పలువురు నాయకులు అభినందించారు.

– రొంపిచర్ల



వైఎస్సార్ సీపీలోకి పలువురి చేరిక



కార్యాలయంలో పార్టీలో చేరిన వడియ రాజులతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాటా రామిరెడ్డి

నరసరావుపేట: రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామానికి చెందిన 50 వడియరాజుల కుటుంబాలు సర్పంచు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వీరందరూ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ పార్టీ గ్రామాభివృ ద్ధి, కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తుంద న్నారు. ఈ గ్రామం తమ పార్టీకి కంచుకోట అని, రానున్న ఎన్నికల్లో తాము భారీ విజయం సాధిం చటం ఖాయమన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇన్ని కుటుంబాల సభ్యులు చేరడం గొప్ప విష యమని పేర్కొన్నారు. పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి తగిన గౌరవం తప్పకుండా లభిస్తుం దని, వారందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడు, రొంపి చర్ల గ్రామాలకు చెందిన ఇరువురు నాయకులు సోమవారం సొంతగూటికి చేరారు. రొంపిచర్లకు చెందిన మర్రి సుబ్బారావు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరారు. తిరిగి సోమవారం రొంపిచర్లకు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమ క్షంలో కండువ కప్పుకొని పార్టీలో చేరారు. అలాగే సంతగుడిపాడు గ్రామానికి చెందిన కాటా రామిరెడ్డి ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తిరిగి ఆ పార్టీకి రాజీనామ చేసి సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుబ్బారావు, రామిరెడ్డిలు మాట్లాడుతూ ఆపార్టీలో ఇమడలేక పోయామని, వైఎస్సార్ సీపీలో ఉన్న స్వేచ్ఛ ఆపార్టీలో లేవ న్నారు. జగనన్నా ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్ర మాలన్నీ కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎమ్మెల్యేగా డాక్టర్ గోపిరెడ్డిని, ఎంపీగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుం టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చపారపు గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, బత్తుల రామకృ ష్ణ, ఎలికా శివన్నారాయణ, చింతగుంట అంజిరెడ్డి, కేబుల్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైటప్: 29ఎన్ఆర్‌పీటీ 21: ఎమ్మెల్యే డాక్టర్ గోపి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మర్రి సుబ్బారావు

తెలుగు-కన్నడ కవితా గోష్టికి రాకేష్



నరసరావుపేట ఈస్ట్: హైదరాబాద్‌లోని కర్ణాటక సాహిత్య మం దిరంలో మే 5వతేదీన జాతీయస్థాయి తెలు గు-కన్నడ కవితా గోష్ఠిలో పాల్గొనేందుకు పట్టణానికి చెందిన సాహితీవేత్త గుండాల రాకేష్‌కు ఆహ్వానం లభించింది. కన్నడ సాహిత్య పరిషత్ సౌజ న్యంతో అంతర్జాతీయ సాంస్కృతిక సేవా సం స్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ కవితా గోష్టిని ఏర్పాటు చేసినట్టు రాకేష్ సోమవారం తెలిపారు. దేశవ్యాప్తంగా 100 మంది పాల్గొనే కవితా గోష్టికి తనకు ఆహ్వానం పంపటం పట్ల రాకేష్ హర్షం వ్యక్తం చేశారు. కళావేదిక అంత ర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమాదేవి, కన్నడ సాహిత్య పరిషత్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏ కష్టం వచ్చిందో...!



సంఘటనా స్థలంలో మృతదేహం

నరసరావుపేట టౌన్: గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహ త్యకు పాల్పడిన సం ఘటన సోమవారం పట్టణంలో చోటుచేసు కుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శృంగేరి శంకర మఠం సమీపంలో సుమారు 35 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహం రైలు పట్టాలపై పడి ఉందన్న సమాచారం మేరకు ఎస్ఐ తన్నీరు సుబ్బారావు సంఘటనా స్థలా నికి చేరుకున్నారు. మృతదేహం పడిఉన్న ఆన వాళ్లను బట్టి ఆత్మహత్యగా పోలీసులు భావిస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి ఆనవాళ్లు తెలిసిన వారు రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

ఓటర్ స్లిప్పులు పంపిణీ పారదర్శకంగా చేయాలి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తహసీల్దారు నక్కా లక్ష్మి లావణ్య అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామపం చాయతీలు ఉండగా 32 వేల 625 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.

ఉచితానికి కన్నీరేందుకు?

చినతురకపాలెంలో తాగునీటి ఎద్దడిని నివారిం చేందుకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తు న్నా రు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతిరోజు పది ట్యాంక ర్లు ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. గత టీడీపీ పాలనలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ఒక్కో బిందెకు రూ.10లు చొప్పున వసూలు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరు వాత కేవలం రూ.5కే నీటిని అందించారు. గ్రామ స్తులపై ఆ భారం కూడా ఉండకూడదనే ఉద్దేశ్యం తో రెండు సంవత్సరాలుగా ఉచితంగానే తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందుకు అయ్యే మొత్తాన్ని పంచాయతీ భరిస్తోంది. ప్రతిరోజు ఎనిమిది నుంచి పది ట్యాంకర్లతో గ్రామంలో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయితే గ్రామంలో పర్యటించిన టీడీపీ నాయకులు తాగు నీటిని అమ్ముకుంటున్నారని విమర్శించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే తాగునీటిని విక్రయిం చారని వారు గుర్తుచేస్తున్నారు.

–నరసరావుపేట రూరల్



సంక్షేమం కొనసాగాలంటే జగనన్న రావాలి

నరసరావుపేట రూరల్: కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికి అందుతున్న సంక్షేమ పథ కాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని పట్టణ వైద్యులు డాక్టర్ పేరం రాజనందా రెడ్డి, డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డిలు తెలి పారు. మండలంలోని దొండపాడులో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతుగా నిర్వహిం చిన ప్రచారంలో వైద్యులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి గత 58 నెలలుగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరోసారి సీఎంగా జగ నన్నను ఎన్నుకుంటేనే సంక్షేమం పారదర్శకంగా ప్రతి ఒక్కరికీ అందుతుందని తెలిపారు. మేలు చేసిన వారిని మరువద్దని సూచించారు. కార్యక్ర మంలో సర్పంచ్ జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీ టీసీ నవులూరి వెంకటేశ్వర రెడ్డి, ఉపసర్పంచ్ చిమ టా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దొండపాడులో ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ రాజనందరెడ్డి, డాక్టర్ క్రాంతికుమార్ రెడ్డి

బొందిలి కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తాం

హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: బొందిలి కులస్తుల అభ్యున్నతికి వైఎ స్సార్ సీపీ కట్టుబడి ఉందని, ఆ కులాన్ని గుర్తించిన పార్టీ తమదేనని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వినుకొండ రోడ్డు లోని జూపల్లి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బొందిలిల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. కోటప్పకొండలో బొందిలిల సత్రం అభివృద్ధికి ఎంపీ నిధులతో పాటు తమ నిధులు కేటాయించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సాస్ సీపీ ప్రభుత్వం బీసీలకు అండగా ఉంటుందని, వచ్చే ఎన్ని కల్లో తనతోపాటు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను మద్దతు ప్రకటించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు, ప్రముఖ టీవీ విశ్లేషకులు, ఆడిటర్ నాగార్జునరెడ్డి, ముదిరాజు కార్పొరేషన్ డైరక్టర్ ఇయం.స్వామి, కోట ప్పకొండ అభివృద్ధి కమిటీ సభ్యుడు సుబ్రమణ్యం నాయీ, పండరీభాయి, తదితర బొందిలి సంఘ నాయకులు, సంఘీయులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న డాక్టర్ గోపిరెడ్డి

ఒక్క ఫిర్యాదుతో ఐదు కేసులకు విముక్తి

ఇద్దరు నిందితుల అరెస్టు

చిలకలూరిపేట టౌన్: వ్యసనాలకు బానిసై పలు నేరాలు చేస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఇద్దరు నిందితుల్ని చిలకలూరిపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు ద్విచక్ర వాహ నాలు, మూడు సెల్‌ఫోన్ల తో పాటు రూ.3 వేల నగదు స్వాధీనం చేసు కున్నారు. వీరిద్దరి అరెస్టుతో ఒకేసారి ఐదు కేసులను ఛేదించి పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌చే అభినందనలు అందుకున్నారు. సోమ వారం రూరల్ సీఐ పి.శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ ఈనెల 26వ తేదీ రాత్రి బొప్పూడి సాంబశివరావు అనే వ్యక్తి అన్నారం నుంచి బొప్పూడి గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా మండలంలోని గొట్టిపాడు గ్రామంలోని కుప్పగంజి వంతెన వద్ద బైక్‌ను ఆపి కత్తి బెదిరించి సెల్‌ఫోన్, రూ.3 వేల నగదు లాక్కొని ఉడాయించడం తో రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యా ప్తులో పట్టణంలోని ఎరుకల కాలనీ, బింగి రామ్మూర్తి పార్కు వద్ద నివసించే దేవరకొండ హేమంత్ కుమార్ అలియాస్ బోసు, నరసరావుపేట పట్టణం కోడెల శివప్రసాద్ కాలనీ చెందిన దేవర భవానీ అలియాస్ చిన్న ఈ దోపిడీకి పాల్పడినట్లు తేలింది. నిందితులను ఎంతో చాకచక్యంగా లింగంగుంట్ల బస్‌స్టాప్ వద్ద అదు పులోకి తీసుకున్నాం. వారి నుంచి స్కూటీ–1, బైక్ –1, యాపిల్ ఐఫోన్–1 ఒన్ ప్లస్ ఫోన్స్–2, నగదు రూ.3 వేలు స్వాధీనం చేసుకున్నాం. సదరు నిందితు లు మరో నాలుగు నేరాల్లోనూ ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు వెల్లడిం చారు. అనతి కాలంలోనే కేసు ఛేదించిన రూరల్ సీఐ పి శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు జి.రవికృష్ణ, వి.బాలకృష్ణ, ఏఎస్ఐ డి.రోశిబాబు, సిబ్బంది రవి, ఇర్మియా, శ్రీకాం త్‌రెడ్డిలను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందిం చారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి

గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు ఆహ్వానం

చిలకలూరిపేటటౌన్: ఏపీ గిరిజన సంక్షేమ గురు కుల బాలుర పాఠశాలలో 6 నుంచి పదో తరగతిలో బ్యాక్‌లాగ్ భర్తీకై విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎంవీ మురళీ ధర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర విద్యాలయంలో వచ్చే విద్యాసంవత్సరానికి ఎస్టీ కేటగిరిలో –30, ఎస్సీ –5, బీసీ –2, ఓసీ –1, ఏఈక్యూ (ఏజెన్సీ ప్రాంత ఉద్యోగుల పిల్లలు) –1, దివ్యాంగులు –1 లాటరీ పద్ధతిన కేటాయించనున్నట్లు వెల్లడించారు. అయితే 7 నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు ఎస్టీలకు మాత్రమే దరఖాస్తు చేసుకునే వీలుంద న్నారు. ఆసక్తి కలవారు 20వ తేదీ సాయంత్ర 5 గంటలోపు సమర్పించాలన్నారు.

పక్షం రోజుల్లో పెళ్లి.. యువకుడి ఆత్మహత్య

యడ్లపాడు: మరో పక్షంరోజుల్లో పెళ్లి చేసుకోవాల్సిన యువకుడు..హఠా త్తుగా బలవన్మరణానికి పాల్పడటం మిస్టరీగా మారింది. యడ్లపాడు మం డలం బోయపాలెం గ్రామంలోని సోమవారం వెలుగు చూసింది. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బుల్లు బెహరా(27) కుటుంబ సభ్యులతో కొద్దికాలంగా యడ్లపాడు మండలం విశ్వతేజ నూలుమిల్లులో చేరి కార్మి కులుగా పనిచేస్తున్నారు. బెహరాకు ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. మరో 15 రోజుల్లో వివాహ వేడుకలు చేయాల్సి ఉండగా, అతని కుటుంబ సభ్యులు పెళ్లి పనులకు చూసుకునేందుకు స్వగ్రామానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం వారి కుటుంబ సభ్యులు ఒడిశా నుంచి ఫోన్ చేయగా ఎం తకూ లిఫ్ట్ చేయకపోవడంతో మిల్లు యాజమాన్యంకు సమాచారం అందిం చారు. దీంతో మిల్లు లోని కార్మికులు వెళ్లి బెహరా గదికి వెళ్లి చూడగా పైకప్పు ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే గుం టూరు జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనపై మిల్లు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు.